# స్వాగతించి..ఆశీర్వదించి



గునుకులపల్లిలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌కు సంఘీభావం తెలుపుతున్న దివ్యాంగుల సంఘం మండలాధ్యక్షుడు



గురుకులపల్లిలో మహిళలతో కోలాటం ఆడుతున్న హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్

చిగురుమామిడి, నవంబర్ 4: హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ శనివారం చిగురుమామిడి మండలంలో విస్తృత ప్రచారం చేశారు. నవాబుపేట, గాగిరెడ్డిపల్లి, బొల్లోనిపల్లి, మకుటంపల్లి, గునుకులపల్లె, ఓగులాపూర్, ఇందుర్తి, లంబాడిపల్లి, సీతారాంపూర్ గ్రామాల్లో పర్యటించి, ఓట్లు అభ్యర్థించారు. ఆయాచోట్ల ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌కు మంగళహారతులు, బతుకమ్మలతో మహిళలు ఘన స్వాగతం పలికి తిలకం దిద్దారు. డప్పు చప్పుళ్లు, కుల వృత్తుల ప్రదర్శనలతో కుల సంఘాల సభ్యులు, యువకులు స్వాగతించారు. ప్రచారంలో సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ భేతి రాజిరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్‌రెడ్డి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ రామోజు రజిత, పార్టీ మండల అధ్యక్షురాలు అందె సుజాత, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు సాంబారి కొమురయ్య, మండల కో-ఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, సర్పంచులు సుద్దాల ప్రవీణ్, సన్నిల్ల వెంకటేశం, బోయిని శ్రీనివాస్, ఎంపీటీసీ మంకు స్వప్న, గ్రామ శాఖ అధ్యక్షులు పిల్లి వేణు, కల్వల సంపత్‌రెడ్డి, సన్నిల మల్లేశం, ఎస్కే సిరాజ్, ఎంఁద్ర నారాయణ, శ్యామకూర సంపత్‌రెడ్డి, ఎల్లయ్య, నాయకులు కల్వల రాజేశ్వర్‌రెడ్డి, అజేందర్‌రెడ్డి, చింతపూల ఆంజనేయులు, కొమ్మ ర భూపతిరెడ్డి, అన్నాడి మల్లికార్జున్‌రెడ్డి, చెల్పూ రీ విష్ణుమాచారి, మహిళా నాయకురాళ్లు ఆకవరం భవాని, కొమ్మెర మంజుల, గొల్లపల్లి అరుణ, సదా శ్రీలత, శ్యామల తదితరులు ఉన్నారు.

### లక్ష్మారెడ్డి, పాపిరెడ్డి తమ

## వైఖరిని మార్చుకోవాలి

**-గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్**

హుస్నాబాద్, నవంబర్ 4: రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ సభ్యుడు కవ్వ లక్ష్మారెడ్డి, ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ పాపిరెడ్డి తమ వైఖరిని మార్చుకోవాలని గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ హితవు పలికారు. శనివారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హుస్నాబాద్‌లో నిర్వహించే సమావేశంలో బీఆర్ఎస్‌కు అనుకూలమా, వ్యతిరేకమా అనేది చెప్పడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీపై బురద జల్లేందుకు ప్రయత్నిస్తే రాష్ట్ర స్థాయి పదవులు అనుభవించిన మిమ్మల్ని ప్రజలు క్షమించరన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారం చేసే సమావేశమైతే దానిని అడ్డుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర జేఏసీ నాయకురాలు రాజేశ్వరి, నాయకురాలు అనురాధ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బుర్ర శ్రీనివాస్‌గౌడ్



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

## చేరికల జోష్

- బెజ్జంకి మండలంలో కాంగ్రెస్, బీజేపీకు షాక్
- సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక
- అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు ప్రకటన

బెజ్జంకి, నవంబర్ 4: మండలకేంద్రంతో పాటు, పెరుకబండ, కల్లెపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. పార్టీ గెలుపుకోసం ప్రతిఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రజలు ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. గతంలో రాష్ట్రాభివృద్ధికి కాంగ్రెస్ ఏమి చేయలేదని, వాటిని చెప్పే ముఖం లేక గ్యారంటీల పేరుతో ప్రజల ముం దుకు వస్తున్నారన్నారు. ఈ నెల 30న కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల, జడ్పీటీసీ కనగండ్ల కవిత, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చంద్రకళ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## రసమయికి మద్దతుగా ప్రచారం

బెజ్జంకి, నవంబర్ 4 : మానకొండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్‌కు మద్దతుగా మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టి అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, మ్యానిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల, ఎంపీటీసీ శారద, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బెజ్జంకిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ లింగాల నిర్మల, నాయకులు

## బీఆర్ఎస్‌కే ప్రజాదరణ



కాంగ్రెస్ నాయకుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్‌ను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్

- సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎన్నికల ప్రచారంలో హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్

సైదాపూర్, నవంబర్ 4: హుస్నాబాద్ ఎమ్మెల్యేగా వొడితల సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్ కోరారు. శనివారం మండలంలోని అమ్మనగుర్తి, బొమ్మకల్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో మరోసారి కేసీఆరే సీఎం అవుతారన్నారు. ఆయన తీసుకువచ్చిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. గతరెండు సార్లు ఎమ్మెల్యేగా వొడితల సతీశ్‌కుమార్ చేసిన అభివృద్ధి నేడు గ్రామాల్లో కనిపిస్తున్నదన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా బీఆర్ఎస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తున్నదన్నారు. ప్రజాసంక్షేమ పాలన అందిస్తున్న బీఆర్ఎస్‌నే ప్రజలు ఆదరిస్తారన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసిన ప్రజలు నమ్మేపరిస్థితుల్లో లేరన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిక

మండలంలోని అమ్మనగుర్తి గ్రామానికి చెంది న కాంగ్రెస్ నాయకుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా, ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో సుధీర్‌కుమార్ మాట్లాడుతూ, బీఆర్ఎస్‌కు కార్యకర్తలే పునాది అన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. సతీశ్‌కుమార్ గెలుపునకు ప్రతి కార్యకర్త పాటుపడాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, సింగిల్‌విండో చైర్మన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు అబ్బిడి పద్మారవీందర్‌రెడ్డి, మిడిదొడ్డి సరితారమేశ్, ఎస్సీ విభాగం మండలాధ్యక్షుడు ఎల్కపల్లి రవీందర్, నాయకులు చిట్టి ప్రకాశ్‌రెడ్డి, ఏరుకొండ శ్రీనివాస్, తొంట రజనీకాంత్, వేముల నారాయణ, ఈదుల కంటి సంపత్, గోనెల శ్రీనివాస్, ముషికె కుమార్ , అరుణ్‌రెడ్డి, మౌలానా, పౌలు, రాజయ్య, కుమారస్వామి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

సైదాపూర్, నవంబర్ 4: వెన్కేపల్లి-సైదాపూర్ సహకారసంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు సీఈవో చెన్నవేని శ్రీధర్ తెలిపారు. శనివారం మండలంలోని రాయికల్ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోమవారం నుంచి ఆయాగ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతాయని, దీనిని రైతులు గమనించాలని కోరారు.

## బీఆర్ఎస్‌కే పట్టం కట్టండి

హుస్నాబాద్ రూరల్, నవంబర్ 4 : ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్‌కే ప్రజలు పట్టం కట్టాలని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస, అక్కన్నపేట జడ్పీటీసీ భూక్యా మంగ అన్నారు. శనివారం మండలంలోని భల్లూనాయక్‌తండాలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం బంగారు తెలంగాణ అయ్యిందన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించిన ప్రభుత్వం బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. మూడోసారి మళ్లీ సతీశ్ కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకే ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్ రజిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామ్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.



భల్లూనాయక్ తండాలో తెలంగాణ నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు